# ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం



మంత్రాలయం,శివసూర్య, జూలై 12:భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మంత్రాలయం పట్టణ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల కార్యదర్శి ఎం. రాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రాలయం పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా ఎం. రాజును, పట్టణ సహాయ కార్యదర్శులుగా జి. మణికంఠ, డి. కేశవులను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఎం. రాహుల్, నవీన్ కుమార్, మురళి, ప్రాణేష్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు.

**ఆమోదించిన ముఖ్య తీర్మానాలు:**

1. మంత్రాలయం కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ఏర్పాటు చేయాలి.2. శ్రీ మఠం ఆసుపత్రిలో 24 గంటల పాటు అర్హత కలిగిన వైద్యులను నియమించి, ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.3. మంత్రాలయం కేంద్రంలో ఆక్రమణకు గురైన రహదారులను సంబంధిత అధికారులు గుర్తించి వెంటనే సమస్యను పరిష్కరించాలి.4. మంత్రాలయం కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలోని రహదారులు, శ్రీ మఠం పరిధిలోని రహదారులు ఏవో స్పష్టంగా ప్రకటించాలి.5. అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను తక్షణమే పునఃప్రారంభించాలి.6. టోల్‌గేట్ రుసుమును గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోనే వసూలు చేసి, ఆ ఆదాయాన్ని గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించాలి.7. మంత్రాలయం కేంద్రంలో బాలికల కోసం సాంఘిక సంక్షేమ వసతి గృహం (హాస్టల్) ఏర్పాటు చేయాలి."ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ లక్ష్యం. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలి" అని జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప అన్నారు.

# కుంభకోణంలో శ్రీ విజయేంద్ర తీర్థుల మధ్యారాధన



మంత్రాలయం,శివసూర్య, జూలై 12:శ్రీ విజయేంద్ర తీర్థుల మధ్యారాధన శుభ సందర్భంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి పరమపూజ్య శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ తమిళనాడు రాష్ట్రం కుంభకోణంలోని విజయేంద్ర తీర్థుల మూల బృందావనానికి పవిత్ర మహా పంచామృతాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు.స్వామీజీ వేద మంత్రాల నడుమ బృందావనానికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెరలతో కూడిన పంచామృతంతో అభిషేకం చేశారు. అనంతరం పట్టు వస్త్రాలు, పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు, మంగళహారతులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీహరి, వాయుదేవుడు, గురుపరంపర మరియు స్వామీజీ వారి ఆశీర్వాదాలను పొందారు. బృందావన పరిసర ప్రాంతం భజనలు, నామస్మరణలతో భక్తిభావంతో నిండిపోయింది. శ్రీ మఠం పీఠాధిపతి అక్కడికి వచ్చిన భక్తులకు విజయేంద్ర తీర్థుల మహత్యాన్ని భక్తులకు తమ అనుగ్రహ సందేశాన్ని ఇచ్చారు అనంతరం భక్తులందరికీ ఫల మంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారుమధ్యారాధన సందర్భంగా అన్నదానం, ప్రసాద వితరణ కూడా చేపట్టారు. వాతావరణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# మంత్రాలయం జూనియర్ కళాశాలకు కొత్త ప్రిన్సిపల్



మంత్రాలయం,శివసూర్య, జూలై 12:ప్రభుత్వ జూనియర్ కళాశాల మంత్రాలయం నూతన ప్రిన్సిపల్ గా శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు.గతంలో కర్నూలు టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో మ్యాథ్స్ లెక్చరర్ గా సేవలందించిన శ్రీకాంత్ ప్రిన్సిపల్ గా ప్రమోషన్ లభించింది. ఆయన బాధ్యతలు స్వీకరించిన వెంటనే కళాశాల లెక్చర్లు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీకాంత్ లెక్చర్లతో సమావేశమై కళాశాల అభివృద్ధిపై చర్చించారు. ఈ విద్యా సంవత్సరం కళాశాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. బలహీన విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్, రెగ్యులర్ టెస్టులు నిర్వహిస్తామన్నారు.నాణ్యమైన విద్యను అందించడానికి ఆధునిక బోధనా పద్ధతులు అవలంబిస్తామని, డిజిటల్ క్లాసులు, ల్యాబ్ సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు.కళాశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం ఉండేలా చూస్తామని, విద్యార్థులకు నైతిక విలువలతో పాటు పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని తెలిపారు."విద్యార్థులకు మంచి బోధనను అందించి, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడమే మా లక్ష్యం. లెక్చరర్లందరి సహకారంతో కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దుతాం" అని ప్రిన్సిపల్ శ్రీకాంత్ అన్నారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు శ్రీనివాసులు, వీరన్న గౌడ్, రామకృష్ణ, మద్దిలేటి, జీవానంద పాల్, ప్రభాకర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# 'అందరం ఏకమై స్థానిక ఎన్నికల్లో విజయం సాధిస్తాం"



మంత్రాలయం, శివసూర్య, జూలై 12:మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో చేరికలు జోరందుకున్నాయి. వర్గాలు వీడి కార్యకర్తలు ఇన్చార్జి నేతృత్వంలోకి వస్తున్నారు.కోసిగి మండలం జంపాపురం గ్రామానికి చెందిన కీలక నాయకుడు కృష్ణారెడ్డి తన అనుచరులతో కలిసి మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డిని మాధవరం పార్టీ కార్యాలయంలో కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఇంతకుముందు మరో వర్గంలో పనిచేసిన కృష్ణారెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అందరూ ఏకతాటిపై నిలిచి పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి నేతృత్వంలో పనిచేయడానికి ముందుకు వచ్చారు. "నాయకత్వంపై నమ్మకం పెరిగితేనే వర్గాలు కరిగిపోతాయి. ప్రజల విశ్వాసమే నాయకుడికి అసలైన బలం. రాఘవేంద్ర రెడ్డి నాయకత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణతోనే మేము ఈ నిర్ణయం తీసుకున్నాం. అంతర్గత విభేదాలు లేకుండా అందరం టీడీపీ కుటుంబ సభ్యుల్లా ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయపతాకం ఎగురవేస్తాం" అని కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, యువ నాయకుడు రాకేష్ రెడ్డి కృష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిరెడ్డి, సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన్న, మాజీ మండల అధ్యక్షులు జ్ఞానేష్, నాడిగినేని మహాదేవ, క్లస్టర్ ఇన్చార్జి రంగారెడ్డి, ఉప్పాలపాటి అర్జున్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర జూనియర్ షూటింగ్ బాల్ విజేతలుగా బాలురలో పల్నాడు , బాలికలలో విజేతగా నెల్లూరు జట్లు



పులివెందుల స్పోర్ట్స్,శివసూర్య, జూలై 12: ఆంధ్ర ప్రదేశ్ షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో వైయస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్లో గత రెండు రోజులుగా జరుగుతున్న అంతర్ జిల్లాల షూటింగ్ బాల్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పులివెందుల సర్కిల్ ఇన్స్పెక్టర్ శాంతి లాల్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ షూటింగ్ బాల్ ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ



భారతదేశానికి వ్యాప్తి చెందుతూ దినదినాభివృద్ధికి నాంది పలుకుతున్నది. 17 జిల్లాల నుంచి బాలికల చెట్లు పాల్గొనగా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు . మరువసిదిగా హాజరైన కోల ప్రసాద్ కిర్రాగాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతిభగల క్రీడాకారులను నిరంతరం ప్రోత్సహించడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటారని తెలియజేస్తూ పోటీలు నిర్వహించడానికి తన వంతు సహకారం అందిస్తుందనీ తెలిపారు. బహుమతులు బాలుర భాగంలో ప్రథమ విజేతగా పల్నాడు జిల్లా , ద్వితీయ విజేతగా ఎన్టీఆర్ జిల్లా , తృతీయ విజితగా ఏలూరు జట్లు నిలవగా బాలికల జట్లు విజేతగా అనంతపురం జిల్లా , ద్వితీయ విజేతగా నెల్లూరు , తృతీయ విజేతగా చిత్తూరు జట్లు నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరశురాముడు, శాప్ పరిశీలకుడు గౌస్ బాషా, టోర్నీ కమిటీ సభ్యులు అనిల్ కుమార్, శౌరి కుమార్ , మునిరాజ్ తది తరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హలహర్వి గ్రామ సీనియర్ నాయకులు బాలసుందరం ఆకస్మిక మరణం పార్టీకి, గ్రామ ప్రజలకు తీరని లోటు.



నందవరం,శివసూర్య, జూలై 12:లిహలహర్వి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బాలసుందరం గారు అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు వారి స్వగృహానికి చేరుకుని



బాలసుందరం పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ...బాలసుందరం పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన నిబద్ధత గల నాయకులు. వారి సేవలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరచిపోదు.ఈ క్లిష్ట సమయంలో బాలసుందరం కుటుంబానికి పార్టీ సంపూర్ణ అండగా ఉంటుంది. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి అవసరమైన ప్రతి సహాయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని" భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బజారి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శాంతిరాజ్, జిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శి ప్రకాశ్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షుడు చాంద్‌బాషా, సావిత్రమ్మ, దస్తగిరి, జయరాజ్ తదితరులు పాల్గొని బాలసుందరం గారి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై తమ ప్రియ నాయకుడికి కన్నీటి నివాళులు అర్పించారు.గ్రామమంతా విషాద వాతావరణంలో మునిగిపోయింది.బాలసుందరం గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబం ప్రార్థిస్తోంది.

# శ్రీ మఠంలో పోటెత్తిన భక్తులు

-- మాంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామివారి దర్శనాలకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు



మంత్రాలయం, శివసూర్య, జూలై 12:మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ మాంచాలమ్మ అమ్మవారిని, శ్రీ గురు రాఘవేంద్ర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మఠం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు తాగునీరు, అన్నదానం, భద్రతా ఏర్పాట్లు, వైద్య సేవలను అందుబాటులో ఉంచి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.ఉదయం నుంచి శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మూల బృందావనంలో విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు వైభవంగా నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీర్వాదాలు పొందారు.రాత్రి జరిగిన రథోత్సవం అత్యంత వైభవంగా సాగింది. ప్రహ్లాదరాయుల ఉత్సవ విగ్రహాన్ని చెక్కరథం, బంగారు రథం, వెండి రథం, నవరత్న రథాలపై ప్రతిష్ఠించి మేళతాళాల నడుమ మఠం ప్రధాన వీధుల్లో ఘనంగా ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగి తమ మొక్కులు చెల్లించుకున్నారు.రోజంతా భక్తుల రాకపోకలతో మంత్రాలయం పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. "జయ గురు రాఘవేంద్ర" నామస్మరణలతో మఠం పరిసరాలు మారుమోగగా, భక్తులు భక్తి పారవశ్యంలో స్వామివారి ఆశీస్సులు పొందారు.

# బీటీ రోడ్డు పనులు వేగవంతం చేయాలి

## పనులు పరిశీలించిన టిడిపి ప్రధాన కార్యదర్శి బొచ్చు ప్రసాదరావు

పనులలో నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి



మెళియాపుట్టి, శివ సూర్య, జులై 12: మెళియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొచ్చు ప్రసాదరావు, గ్రామ నాయకులు పరిశీలించారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో కొసమాల గ్రామాన్ని మోడల్ పంచాయతీ గా తీర్చిదిద్దుతానని ప్రసాదరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. రోడ్డుకు



ఇరువైపులా సైడ్వాల్ నిర్మాణ పనులను కూడా వెంటనే ప్రారంభించి రహదారికి ఇబ్బందులు లేకుండా ఉండాలని కోరారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా కోసమాల గ్రామానికి అనేక మంది ప్రజాప్రతినిధులు నాయకత్వం వహించినప్పటికీ అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం లభిస్తోందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న బొచ్చు ప్రసాద్ సేవలను గ్రామస్థులు అభినందించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం గ్రామానికి అవసరమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిరిపురం వెంకట్రావు, జొన్న తిరుపతిరావు, కత్తిరి ధర్మరావు, అట్ల ఆనందరావు, సవలాపురం షణ్ముఖరావు, సవలాపురం జ్ఞానేశ్వరరావు, చల్ల జ్ఞానేశ్వర్రావు, జొన్న హేమంత్, కొండల సావిత్రమ్మ, సోనాపురం లోకనాథం, అంకడాల గోవిందరావు, చంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

మంత్రాలయం, జూలై 12: మంత్రాలయం మండలం చిలకల దోన గ్రామంలో కుటుంబ కలహాలతో ఓ యువకుడు విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విషాదం నింపింది.గ్రామానికి చెందిన బోయ రంగస్వామి సునీత అనే మహిళను వివాహం చేసుకున్నాడు. వివాహం అయిన కొద్ది రోజుల నుంచే ఇరువురి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. గత కొద్ది రోజులుగా భార్యాభర్తలు తరచూ గొడవపడటంతో విడివిడిగా కాపురం ఉంటున్నారు.ఈ క్రమంలో ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మనస్థాపానికి గురైన రంగస్వామి గడ్డి మందు సేవించాడు. కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించేలోపు అతను మృతి చెందాడు.సమాచారం అందుకున్న మంత్రాలయం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి తల్లి బోయ లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు.

# : జనసేనాని పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని రామతీర్థంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

ప్రజల ప్రార్థనలు జనసేనానితోనే -- రామతీర్థంలో 108 కొబ్బరికాయలతో ప్రత్యేక పూజలు

విజయనగరం జిల్లా, నెల్లిమర్ల నియోజకవర్గంలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ రామతీర్థంలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముంబైలో పవన్ కళ్యాణ్ కుడి భుజానికి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిన నేపథ్యంలో, ఆయన పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకుని మునుపటిలాగే ప్రజల కోసం అంకితభావంతో సేవలను కొనసాగించాలని ఆకాంక్షిస్తూ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి, జనసేనాని ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని మరింత ఉత్సాహంతో రాష్ట్ర ప్రజలకు సేవలు అందించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ఆయన ఆరోగ్యవంతుడిగా తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.ప్రత్యేక పూజల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రాంగణంలో జనసేన నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు సామూహికంగా శ్రీరామ నామస్మరణ చేస్తూ జనసేనాని త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు, వివిధ కమిటీల చైర్మన్లు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, మహిళా నాయకులు, యువజన ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# "సర్ " ప్రక్రియ డిజిటలైజేషన్ పురోగతిపై గ్రామస్తులతో సమావేశం..

పోలవరం డిప్యూటీ తహసిల్దార్ కంభంపాటి శ్రీనివాస్..

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను బిఎల్వోలు నిర్దేశించిన సమయంలో వేగవంతంగా పూర్తి చెయ్యాలని పోలవరం డిప్యూటీ తహసిల్దార్ కంభంపాటి శ్రీనివాస్ సూచించారు..పోలవరం మండలంలో కొనసాగుతున్న "సర్ " ప్రక్రియ డిజిటలైజేషన్ పురోగతి, డోర్ టు డోర్ ఓటర్ల వెరిఫికేషన్ కు సంబంధించి డిప్యూటీ తహసిల్దార్ అధ్యక్షతన మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్ టు డోర్ ఓటర్ల వెరిఫికేషన్,చనిపోయిన, శాశ్వతంగా గ్రామం విడిచి వెళ్లిన, అబ్సెంటీస్ ఓటర్లు జాబితాను బిఎల్ఎ లు మరియు గ్రామస్తుల సమక్షంలో జాబితాలను చదివి వినిపించారు.. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓటర్లు మార్పులు చేర్పులు చేసుకొనేందుకు జూలై 21వ తేదీ నుండి ఆగస్టు 20వ తేదీ వరకు ఎలక్షన్ కమిషనర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.పాత ఓటర్ల జాబితాలో ఉన్న ఓటరు ప్రస్తుతం ఆ చిరునామాలో లేకపోతే లోన్ కేజీ ఆప్షన్ పెట్టాలని ,వారి కొత్త చిరునామా వివరాలను సేకరించి తదుపరి నమోదు చేయాటానికి వీలవుతుందని బిఎల్ఓ లకు సూచించారు.అన్ని రాజకీయ పార్టీలు సహకారంతో డిజిటలైజేషన్ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేసేందుకు పనిచేస్తున్నామన్నారు.ప్రతి ఒక్క ఓటు ఎంతో విలువైనదని,అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు రద్దు కాకుండా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పిల్లి నాగరాజు, బి ఎల్ వోలు, బిఎల్ఏలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# : నేడు పోలవరం ప్రాజెక్టు కు సీఎం చంద్రబాబు. ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పరిశీలన..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జులై 13వ తేదీన పోలవరం విచ్చేసి, ప్రాజెక్ట్ పనుల ప్రగతిని పరిశీలిస్తారు. 13వ తేదీ సోమవారం మధ్యాహ్నం 1. 05 ని.లకు తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి సమీపంలోని వేమగిరి నుండి హెలికాఫ్టర్ లో బయలుదేరి, 1. 20 ని.లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ కి చేరుకుంటారు. ప్రజాప్రతినిధులను, అధికారులను కలుసుకుంటారు. అనంతరం 2 గంటల నుండి 5. 15 ని.ల వరకు పోలవరం ప్రాజెక్ట్ లోని ఈసిఆర్ ఎఫ్ గాప్-2, పవర్ హౌస్ నిర్మాణ

